## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పెండాల భద్రయ్య




పరకాల ఏప్రిల్ 4 (వుదయం ప్రతినిధి): పరకాల బార్ అసోసియేషన్ కు జరిగిన ఎలక్షన్ లో పరకాల బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా పెండాల భద్రయ్య, ఉపాధ్యక్షునిగా శ్రీ కూకట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గా శ్రీ మేకల శ్రవణ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ గా శ్రీ దొగ్గేల రమేష్, ఆర్గనైసింగ్ సెక్రెటరీ గా ఎండీ సబీర్, ట్రేసూరర్ గా రాహుల్ విక్రమ్ లు ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా గుర్రం ప్రవీణ్ఎన్నికైనట్లుగా ఎన్నికల అధికారి పెద్దబోయిన వేణు ప్రకటించారు.

## మృతుడికి నివాళులర్పించిన వరికెల కిషన్ రావు..



పరకాల ఏప్రిల్ 4 (వుదయం ప్రతినిధి):నడికూడా మండల రైతు రక్షణ సమితి మండల అధ్యక్షులు వాంకె రాజు తాత వాంకె రాజేశ్వరరావు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా.. రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు వరికెల కిషన్ రావు.. రాజేశ్వరరావు మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వీరితో పాటు ఆరె సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు లోకటి నగేష్,లోకటి శ్రీనివాస్,రాజేందర్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం బ్రోచర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



గద్వాల ఏప్రిల్ 4(వుదయం ప్రతినిధి)గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు నెల 6 తేదీ ఆదివారం రోజు శ్రీ స్వయంభు ఆంజనేయ స్వామి దేవస్థానం లో శ్రీసీతారాముల కళ్యాణం మహోత్సవం బ్రోచర్లు ను గద్వాల శాసనసభ సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆవిష్కరించారు.సాయంకాలం 6:00 గంటలకు స్వామివారి శోభాయాత్ర లో ఎమ్మెల్యే పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ గౌడ్, రఘువర్ధన్ రెడ్డి, ఆలూరు రామయ్య శెట్టి, మధు, కొత్త గణేష్, షాషా, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ కు విశ్వసనీయత ఉందో లేదో వైసిపి వారే ఆలోచించాలి : షర్మిల



అమరావతి ఏప్రిల్ 4 : జగన్ కు విశ్వసనీయత ఉందో లేదో వైసిపి వారే ఆలోచించాలని షర్మిల మండిపడ్డారు. వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి ఇప్పటి వరకు ఒక్క ఆస్తి కూడా ఇవ్వలేదని షర్మిల విమర్శించారు. విజయమ్మకు సరస్వతి పవర్ షేర్లను జగన్ గిఫ్ట్ డీడ్ ఇచ్చానన్నారు. షర్మిల మీడియాతో మాట్లాడుతూ.. తన తల్లిని మోసం చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. అసలు తను గిఫ్ట్ ఇవ్వలేదని, బహుమతి తన వద్దే ఉందన్నారు. ప్రస్తుతం గిఫ్ట్ ఇచ్చే ఉద్దేశం తనకు లేదని చెప్పారు. సరస్వతి పవర్ షేర్ల ఎంవోయూపై జగన్ స్వయంగా సంతకం పెట్టారని, ఇచ్చిన షేర్లు మళ్లీ తనకే కావాలని కోర్టుకు వెళ్లారని ధ్వజమెత్తారు. తల్లిపై కేసు వేసిన కొడుకుగా, మేనల్లుడి, మేనకోడలి ఆస్తులు కాజేసిన మేనమామగా మిగిలిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు.

## జడ్చర్ల ఎమ్మెల్యే పర్యటనలో వివాదం

జడ్చర్ల, ఏప్రిల్ 4(ఎ.ఎం.ఎస్): జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పర్యటనలో ఇరువర్గాల మధ్య వివాదం చోటుచేసుకుంది. వ్యక్తిగతంగా చోటు చేసుకున్న వివాదం కాస్తా రెండు పార్టీల మధ్య ఘర్షణకు దారితీసింది. ఎమ్మెల్యే హేమాజీపూర్, కోయిలకుంటతండాలో కార్యక్రమం ముగించుకొని బిల్డింగ్‌తండాకు వెళ్తుండగా ఆయన సోదరుడు దుశ్యంత్‌రెడ్డి కారును కోయిలకుంటతండా వద్ద అడ్డుకున్నారు. ఆ తండాలో పొలంబాట విషయంలో స్థానిక కాంగ్రెస్, భారాస కార్యకర్తల మధ్య వివాదం నెలకొంది.

## ఘనంగా సన్మానించిన కుంకుమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మెన్.

### అధ్యక్షుడిగా నాగుర్ల వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శిగా గౌరిశెట్టి నాగరాజు, కోశాధికారిగా నరసింహారెడ్డి ఎన్నిక

పరకాల ఏప్రిల్ 4 (వుదయం ప్రతినిధి): వరంగల్ శివనగర్ లోని ది ఫర్టిలైజర్స్,పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఎన్నికల అథారిటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, సభ్యులు సదానందం,వెంకట్రావు లు అధ్యక్షులుగా నాగుర్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా గౌరిశెట్టి నాగరాజు,కోశాధికారిగా బొద్దిరెడ్డి నరసింహారెడ్డిని ప్రమాణం స్వీకారం చేయించారు.అనంతరం ప్రమాణ స్వీకారం చేసినటువంటి వారిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పలు తీర్మానాలు ప్రవేశపెట్టి వాటిని ఏకగ్రీవంగా ఆమోదించారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డీలర్స్ మరియు కార్యవర్గం సహాయ సహకారాలతోనే అన్ని పనులను పూర్తి చేశామని మునుముందు మీ యొక్క సహాయ సహకారాలు ఇలానే ఉండాలని



అన్నారు. డీలర్స్ శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు.ప్రధాన కార్యదర్శి గౌరీశెట్టి నాగరాజు అసోసియేషన్ ఆర్థిక లావాదేవిలను వివరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల నుండి సుమారు 500 మంది అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. నూతన అధ్యక్షులను ఘనంగా సన్మానించడం జరిగినది.

## సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించినఎమ్మెల్యే విజయుడు

### తహసీల్దార్ ఎన్. జ్యోతి

అలంపూర్ ఏప్రిల్ 4 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గం అయిజ మండలం సంకాపురం గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంను అలంపూర్ శాసనసభ సభ్యులు విజయుడు,అయిజ మండల తహసీల్దార్ జ్యోతి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుత ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పథకాన్ని పూర్తి స్థాయిలో ప్రజలకు అందిస్తామని అయన అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కి, ప్రజా ప్రతినిధులకు ప్రజలు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్.పార్టీ సినియార్ నాయకులు ఎక్లాస్ పురం



నర్సింహా రెడ్డి, వావిలాల రంగారెడ్డి,అయిజ మండల సింగిల్ విండో మాజి అధ్యక్షుడు సంకాపురం రాముడు, పులికల్ చిన్న అన్మంతు, ఉమేష్ గౌడ్,మాజి ఎమ్ పి టి సి. నరసింగరావు స్వామి, సత్య రెడ్డి, మాజీ ఎంపీపీ సుందర్ రాజు, మాజీ సర్పంచ్ లు బద్రయ్య, తాయప్ప, బిందాస్, దేవబండ గౌడ్, సిందనూర్ భ్రమయ్య, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అయిజ అధ్యక్షులు మాల వీరేష్, బిఆర్ఎస్వి అయిజ మండల అధ్యక్షులు బింగిదొడ్డి మత్తలి, శ్రీను వీరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్గా ఎలియాకు పదోన్నతి



హైదరాబాద్ ఏప్రిల్ 4 : కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న 1996 బ్యాచ్కు చెందిన పి.ఎలియా రైల్వే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్గా పదోన్నతి పొందాడు. శుక్రవారం కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్లో రైల్వే ఇన్స్పెక్టర్ ఎల్లప్ప, ఏఎస్సై, హెడ్ కానిస్టేబుల్స్, సిబ్బంది పదోన్నతి పొందిన ఎలియాను అభినందించి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎలియా మాట్లాడుతూ గతంలో వివిధ పోలీస్ విభాగాల్లో పనిచేసి ఉన్నతాధికారుల మెప్పు పొంది అనేక రివార్డులు, ప్రశంస పత్రాలను అందుకున్నట్లు పేర్కొన్నారు. రైల్వే పోలీస్ స్టేషన్కు వచ్చే డి పిర్యాదుదారులకు త్వరితగతిన న్యాయం చేస్తానని హామి ఇచ్చారు.

# ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది.

### రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు కృషి.
### వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళా ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి అభినందనలు..
### రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు.

పరకాల ఏప్రిల్ 4 (వుదయం ప్రతినిధి):

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కు విశేష స్పందన.

రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను గుర్తించి దశలవారీగా భర్తీ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు,పురపాలక శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోని లలిత కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గ యువతీ యువకులకు వివిధ కంపెనీలలో ఉద్యోగావకాశాల కల్పన కు మెగా జాబ్ మేళాను నిర్వహించాగా,రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారుముఖ్య అతిథిగా హాజరై,పరకాల, భూపాలపల్లి ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి,గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అంతకముందు వివిధ కంపెనీలు జాబ్ మేళాలో నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలను మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే లు,కలెక్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు మేలు చేయాలనే ఆకాంక్ష తో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను గుర్తించి దశల వారీగా 2లక్షల ఉద్యోగాలను కల్పించాలని ఉద్దేశంతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు.పదో తరగతి,ఇంటర్మీడియట్ ,ఐటిఐ, డిప్లొమా, బీటెక్ చదివిన నిరుద్యోగ యువత దాదాపుగా 25 నుంచి 30 లక్షల వరకు ఉంటారని అన్నారు. నిరుద్యోగుల పక్షాన నిలబడాలనే ఉద్దేశంతో మెగా జాబ్ మేళాలను ఎమ్మెల్యేలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ప్రైవేట్ రంగం లోనూ ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వేలాదిమంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేతో పాటు వివిధ శాఖల అధికారులు ఈ మెగా జాబ్ మేళా ను నిర్వహించేందుకు తోడ్పడ్డారని తెలిపారు. ఈ జాబ్ మేళా యువత కెరీర్ కు ఎంతో దోహదపడుతుందని అన్నారు. 50 కి పైగా వివిధ కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని నైపుణ్యాలను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువత అందిపుచ్చుకోవాలన్నారు. ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకునేందుకు యువతలో నైపుణ్యాలను పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులో స్కిల్ యూనివర్సిటీని దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్రంలో నెలకొల్పిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఒక్క ప్రభుత్వ ఉద్యోగానికి దాదాపు మూడు వేల మంది వరకు పోటీ పడుతున్నారని,మిగతావారు నిరాశ పడుతున్నారని అన్నారు. ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగ అవకాశాలను కల్పించాల్సిన బాధ్యత తమపై ఉందని భావనతో రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చినట్లయితే తద్వారా లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు.హైదరాబాదులో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు కోసం ప్రభుత్వం ముందుకెళ్తుంటే కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారని అన్నారు.రాష్ట్ర యువత భవిష్యత్తు పట్ల పరిశ్రమలను తీసుకువచ్చి తద్వారా లక్షలాదిమంది కి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. యువతలో నైపుణ్యాలను పెంపొందించడానికి నైపుణ్య కేంద్రాలు ఏర్పాటు కానున్న. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ని పెట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రగతిలో యువత భాగస్వామ్యం




కావాలన్నారు. గ్రూప్ 1 పరీక్షలను తమ ప్రభుత్వం త్వరలోనే గ్రూప్ 1 అధికారులు బాధ్యతలను చేపట్టనున్నారని పేర్కొన్నారు. వివిధ గ్రూప్స్ పరీక్షల నిర్వహించి 57వేల మందికి ఉద్యోగాలను కల్పించినట్లు చెప్పారు మెగా జాబ్ మేళా నిర్వహించి వేలాది మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగావకాశాలను కల్పించే విధంగా కృషి చేసిన పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారి కి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.....మెగా జాబ్ మేళా కు పెద్ద ఎత్తున హాజరైన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల ను కల్పించాలనే సంకల్పంతో మెగా జాబ్ మేళా ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తు లోను ఉద్యోగ, ఉపాధి అవకాశాల ను కల్పిస్తామన్నారు. శిక్షణ పొందిన ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేవిధంగా కృషి చేస్తామన్నారు. రాబోయే నాలుగేళ్ల లోనూ ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఉద్యోగ అవకాశాల కల్పన అనేది నిరంతర ప్రక్రియ అని అన్నారు. నిరుద్యోగ యువత ఆయా గ్రామాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మెగా జాబ్ మేళా లో వివిధ కంపెనీలు ఐదు వేలకు పైగా ఉద్యోగావకాశాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ మాట్లాడుతూ...భూపాలపల్లి లోను ఈ నెల 26వ తేదీన మెగా జాబ్ మేళా ని నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్స్ పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తుందన్నారు. ఈ సందర్భంగా మెగా జాబ్ మేళా లో పాల్గొన్న వివిధ కంపెనీలు అర్హతలను బట్టి ఇంటర్వ్యూలలో ఆఫర్ లెటర్లను మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద తదితరుల చేతుల మీదుగా ఎంపికైన అభ్యర్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మన్ ఐనగాల వెంకట్రాంరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, డీఎఫ్ వో అనూజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, వివిధ శాఖల అధికారులు, వివిధ కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

## కేంద్రంలో ప్రత్యేక మంత్రి శాఖ ఏర్పాటు చేయాలి

### కేంద్రమంత్రి అమిత్ షా తో ఆర్. కృష్ణయ్య చర్చలు

న్యూ డిల్లీ ఏప్రిల్ 4 : కేంద్రంలో ప్రత్యేక మంత్రి శాఖ ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి అమిత్ షా తో వారి నివాసంలో జాతీయ బి.సి సంక్షేమ సంఘ అధ్యక్షులు , రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య అరగంట పైగా చర్చలు జరిపారు. రాజ్యాంగం ప్రకారం బి.సిల వాటా విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో ఎప్పుడిస్తారు?– జాతీయ బి.సి కార్పొరేషన్ ద్వారా బి.సి కుల వృత్తులకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలనిఈ దేశంలో గత కేంద్ర ప్రభుత్వాలు గత 76 సంవత్సరాలుగా బీసీలకు ఏ రంగంలో కూడా జనాభా ప్రకారం వాటా ఇవ్వలేదని కృష్ణయ్య పేర్కొన్నారు. విద్యా,ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో కనీస ప్రాతినిధ్యం లభించలేదు ఇది ప్రజాస్వామ్య దేశం. ప్రజాస్వామ్యంలో అన్ని సామాజిక కులాలకు వారి వారి జనాభా ప్రకారం అన్ని రంగాలలో వాటా ఇవ్వాలి కానీ 76 సంవత్సరాలు గడిచిన వాటా ఇవ్వడం లేదు. బి.సి లంటే ఉత్పత్తి కులాలు. దేశ సంపద సృష్టిస్తున్నారు. కాని సంపద అనుభవించే హక్కు లేదు. అవకాశం లేదు. పన్నులు కట్టే దేశ బడ్జెట్ ఇస్తున్నారు. కాని బడ్జెట్ లో కనీస వాటా లేదు. ఓట్లు వేసి అధికారం ఇస్తున్నారు. కాని అధికారంలో బి.సి లకు వాటా ఇవ్వడం లేదు. ఈ దేశం లో బి.సిలకు చాలా అన్యాయం జరుగుతుందన్నారు. ఇది ప్రజస్వామ్యదేశం అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి, వారి జనాభా ప్రకారం వాటా ఇవ్వాలి. అప్పుడు దేశంలో సమైక్యత, సమగ్రత, శాంతి ఉంటుంది. అందుకోసం బి.సి లకు రావలసిన వాటా కోసం మరోసారి అధ్యయనం జరుగాలి. బి.సి లకు రాజ్యాంగబద్ధమైన హక్కులు–వాటా కల్పించవలసిన సమయం ఆసన్నమైనది. 76 సంవత్సరాల ప్రజాస్వామ్య భారత వ్యవస్థలో 56 శాతం జనాభా గల బి.సి లకు రాజకీయ రంగంలో 14 శాతం, ఉద్యోగ రంగంలో 9 శాతం. పారిశ్రామిక రంగంలో ఒక శాతం, ప్రైవేటు రంగంలోని ఉద్యోగాలలో 5 శాతం, ఉన్నత న్యాయ స్థానాలలో 2 శాతం ప్రాతినిధ్యం లేదంటే బి.సి లకు జనాభా ప్రకారం అన్నీ రంగాలలో వాటా ఇవ్వవలిసిన ఆవశ్యకతను తెలుపుతుంది. 56 శాతం జనాభా గల బీసీలకు ఇంత తక్కువ ప్రాతినిధ్యం యుంటే ఇదేమి ప్రజా స్వామ్యం అని ప్రశ్నించారు. బీసీలకు ఇచ్చేది బిక్షం కాదు. ఇది రాజ్యాంగ బద్ధమైన ప్రజాస్వామ్య హక్కు స్వాతంత్రం వచ్చినప్పుడు బీసీలకు అసెంబ్లీ – పార్లమ్మెటుల్లో రిజర్వేషన్లు పెట్టకుండా అన్యాయం చేశారు. త్వరలో సేకరించి బోయే జనాభా గణనలో కులాల వారిగా బీసీ జనాభా గణన చేయాలని సమావేశం కోరింది. ఎస్సీ/ఎస్టీల జనాభా ను కులాల వారిగా సేకరిస్తున్నారు. బీసీల జనాభా సేకరించడానికి అభ్యంతరాలు ఏమిటి? చట్టపరమైన, న్యాయపరమైన అవరోధాలు ఏమీ లేవు. పులులు తదితర జంతువుల లెక్కలు ఉన్నాయి. కానీ బిసి జనాభా లెక్కలు చేయాలంటే అనేక అభ్యంతరాలు చెబుతున్నారు. ఈ వైఖరి మార్చుకోకపోతే బీసీలు తిరగబడతారని తెలిపారు . సుప్రీం కోర్టు – హై కోర్టు బి.సి. జనాభా లెక్కలు సేకరించాలని 40 సం.రాలుగా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తున్నాయి. కానీ కేంద్ర ప్రభుత్వం బి.సి జనాభా లెక్కలు తీయకుండా బికించి అన్యాయం చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం బీసీ అనుకూల వైఖరి మార్చుకోవాలని కోరారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి వారి జనాభా ప్రకారం రాజకీయ రంగంలో ప్రాతినిధ్యం కల్పించాలి. కానీ మనదేశంలో 56 శాతం జనాభా కలిగిన బీసీలకు ఇంతవరకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించకుండా ఈ కులాలను అణచిపెట్టారు. ప్రపంచంలో అణచివేతకు వివక్షకు గురైన అన్ని వర్గాలకు, అన్ని రంగాలలో వాటా ఇచ్చి ఇతర అభివృద్ధి చెందిన వర్గాలతో సమానంగా అభివృద్ధి చేశారు.

## బియ్యపు గింజ పై శ్రీరామ నామం

### శ్రీరామ నామమే మోక్షప్రదం: చక్రవర్తి ఆచార్యులు

అలంపూర్ ఏప్రిల్ 4 (వుదయం ప్రతినిధి) శ్రీరామనవమి సందర్భంగా బియ్యపు గింజ పై శ్రీరామ నామాన్ని లిఖించి శ్రీ రాములవారి కల్యాణోత్సవం లో స్వామి వారి పాదాలు చెంత ఉంచడం, స్వామివారి కళ్యాణం జరిగే అక్షింతలలో ఆ బియ్యాన్ని సమర్పించడం ప్రతి సంవత్సరం ఆనవాయితీ. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా అయిజ పట్టణానికి చెందిన చక్రవర్తి ఆచార్యులు గత 15 సంవత్సరాలుగా బియ్యపు గింజపై శ్రీరామ నామాన్ని రాసస్తూ రామభక్తిని చాటుకున్నారు. నిరంతరం భగన్నామస్మరణ, అందరి పట్ల సమభావం భగవంతుని పట్ల అనంతమైన ప్రేమ గౌరవం, అలాగే కుటుంబ సంబంధాలు, ప్రతి మనిషి సమాజంలో ఎలా ఉండాలి, నిరంతరం అందరితో ఈ విషయాలన్నీ పంచుకుంటూ ప్రతి ఒక్కరిని భక్తి మార్గంలో నడిపిస్తూ, జీవిత గమనంలో భక్తే ప్రధానమని, తన వాగ్దాటి ఉచ్చారణతో, స్వామివారి సేవలో తరిస్తూ, నిరంతర భగవన్నమస్మరణతో 35వేల బియ్యపు గింజల పై శ్రీరామ నామాన్ని నిరంతరంగా వ్రాస్తూ అందరి చేత ప్రశంసింపబడుతున్నారు. అయిజ మండలం తుపత్రాల గ్రామంలో శ్రీ రాముల వారి ఆలయంలో జరిగే కళ్యాణం ఉత్సవంలో ఈ కార్యక్రమాన్ని గత 15 సంవత్సరాలుగా భక్తి పూర్వకంగా నిర్వహిస్తూ గ్రామంలో అందర్నీ భక్తి మార్గంలో పయనించేటట్లు చేస్తూ, తన జీవితం కొనసాగిస్తున్నారు.ప్రతి మనిషి జీవన మార్గంలో భక్తి ప్రధానమైందని, నేటి యువత దుర్వేసనాలకు బానిసలు కాకూడదని,భారతీయ సంస్కృతి



సాంప్రదాయంలో, కుటుంబ వ్యవస్థ చాలా బలోపేతమైందని తల్లిదండ్రిని గౌరవించి వారు చెప్పిన మార్గంలో నడుచుకొని అత్యున్నత స్థానానికి ఎదగడానికి తోడ్పాటు అవుతుందని ఈ సందర్భంగా చక్రవర్తి ఆచార్యులు తెలియజేశారు.

శ్రీరామచంద్రమూర్తి తల్లి తండ్రి గురువులకు ఎంత ప్రాధాన్యత ఇచ్చారో ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.నేటి ప్రజలకు అందరికీ శ్రీరామచంద్రమూర్తి ఎంతో ఆదర్శం అని అన్నారు. అలాగే మనకు పాఠశాలల్లో చదువులు చెప్పే గురువులను గౌరవించి, తగు ప్రాధాన్యతను ఇవ్వడం వల్ల నేటి యువత మంచి మార్గంలో పయనించే అవకాశం ఉందని, ఈ సందర్భంగా చక్రవర్తి ఆచార్యులు తెలియజేశారు.